# మరోసారి ఆశీర్వదించండి

- వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్
- గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం

మర్పల్లి, అక్టోబర్ 30 : తెలంగాణలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని, మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కోరారు. సోమవారం మండల పరిధిలోని సిరిపురం, వీర్లపల్లి, కొత్లాపూర్, కోట్‌మర్పల్లి గ్రామాల్లో మండల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేండ్ల క్రితం కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణలో 60 ఏండ్లలో చేయని అభివృద్ధి సీఎం కేసీఆర్ చేసి చూయించారని తెలిపారు. కష్టాలు పెట్టే కాంగ్రెస్ పాలన వద్దని, కేసీఆర్ పాలననే ముద్దని అన్నారు. సిరిపురంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కొత్లాపూర్‌లో ఇటీవల బీఆర్‌ఎస్ కార్యకర్త ఉదండ ఎల్లయ్య మృతి చెందడంతో ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మల్లయ్య, సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ కళావతి ప్రకాశ్, విజయలక్ష్మిరాచయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్ గుప్తా, ఎంపీపీ లలితారమేశ్, జడ్పీటీసీ మధుకర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మల్లేశం, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మర్పల్లి :కోట్‌మర్పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

### బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టండి

కోట్‌పల్లి : ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా అనునిత్యం పనిచేసే ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను మరోసారి ఆశీర్వదించాలని ఆయన సతీమణి సబిత కోరారు. సోమవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆనంద్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సావిత్రీదశరథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలతో పేదలకు ఎంతో లబ్ధి

ధారూరు : బీఆర్‌ఎస్ పార్టీ చేపట్టిన పథకాలు ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతున్నాయని పార్టీ మండల నాయకులు తెలిపారు. సోమవారం ధారూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌కు మద్దతుగా వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆనంద్ ఎంతో కృషి చేశారని, అభివృద్ధిని చూసి ఆనంద్‌ను ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కోట్‌పల్లి : ఎన్నారంలో ప్రచారాన్ని నిర్వహిస్తున్న సబితాఆనంద్



కెరెల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## అభివృద్ధిని చూసి ఓటేయండి



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ భవాని

నవాబుపేట, అక్టోబర్ 30 : మండలంలోని గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతున్నది. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య తరపున ఎంపీపీ కాలె భవాని ప్రచారం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోకు సంబంధించిన పత్రాలను ఇంటింటికీ పంచుతూ సంక్షేమ పథకాలపై వివరిస్తున్నారు. సోమవారం తిమ్మారెడ్డిపల్లి, నవాబుపేట, యెత్రాజ్‌పల్లి, వట్టిమీనాపల్లి గ్రామాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ఎమ్మెల్యే కాలె యాదయ్య చేసిన అభివృద్ధి పనులను చూసి మరోసారి ఆశీర్వదించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జయమ్మ, ఎంపీటీసీ పద్మానాగిరెడ్డి, పీఏసీఎస్ రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, సర్పంచులు విజయలక్ష్మిప్రకాశ్, నాయకులు తల్లారి కుమార్, ఘనపురం శాంతికుమార్, రవికాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీకే కాదు.. పదవికీ రాజీనామా చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, కౌన్సిలర్ పుష్పలతారెడ్డి

వికారాబాద్, అక్టోబర్ 30 : పార్టీకే కాదు.. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి కూడా రాజీనామా చేయాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, కౌన్సిలర్ లంకా పుష్పలతారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయంలో స్థానిక కౌన్సిలర్లతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. గత నాలుగేండ్లు బీఆర్‌ఎస్ పార్టీలో ఉంటూ చైర్‌పర్సన్‌గా వ్యవహరించారన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లపై అభిమానం ఉందంటూనే పార్టీకి రాజీనామా చేశావన్నారు. అయితే ఎమ్మెల్యే ఆనంద్ సహకారంతో 24మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా తీర్మానం చేస్తే వచ్చిన మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి ఎందుకు రాజీనామా చేయలేదని నిలదీశారు. అప్పట్లో రెండున్నరేండ్లు పదవిలో ఉంటానని చేసుకున్న ఒప్పందం మేరకు వెంటనే ఎందుకు రాజీనామా చేయలేదని మండిపడ్డారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక పోయిన చైర్‌పర్సన్ ఎమ్మెల్యేను విమర్శించడం సరికాదని తెలిపారు. చైర్‌పర్సన్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టలేదని ఇందుకు సంబంధించి ఆధారాలు చూపాలన్నారు. ఎన్నడు లేని విధంగా కౌన్సిల్ సమావేశానికి పోలీసులు బందోబస్తు ఎందుకు ? సమావేశంలో వీడియో గ్రఫీ ఎందుకు అని నిలదీశారు. మహిళా కౌన్సిలర్ చేతిలో నుంచి చైర్‌పర్సన్ మైక్ లాక్కోవడం మీ దురుసు ప్రవర్తనకు నిదర్శనమన్నారు. చైర్‌పర్సన్ పదవి కోసం కోర్టులో కేసు వేశారని, తర్వాత ఆ కేసు మాకు అనుకూలంగా రావడంతో జీర్ణించుకోలేక పోయారన్నారు. తక్షణమే మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజ్యలక్ష్మి, పావని, ప్రవళిక, స్వాతి, గాయత్రి, మంజుల, అనిత, అనంత్‌రెడ్డి, సురేశ్, రామస్వామి, నవీన్‌కుమార్, కృష్ణ, కృష్ణారెడ్డి, రాములు, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సురేశ్, సుభాన్‌రెడ్డి, విజయ్‌కుమార్, దేవదాసు, సుభాష్, మల్లేశం, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలు.. బీఆర్‌ఎస్ వైపే



మాట్లాడుతున్న నయీం

తాండూరు, అక్టోబర్ 30 : ప్రత్యేక తెలంగాణలో ముస్లింల సంక్షేమానికి సీఎం కేసీఆర్ సర్కార్ పెద్దపీట వేసిందని, బీఆర్‌ఎస్ వైపే ముస్లింలు ఉన్నారని పార్టీ తాండూరు పట్టణ అధ్యక్షుడు నయీం పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ బీఆర్‌ఎస్ అన్నారు. గత తొమ్మిదిన్నర ఏండ్లలో తెలంగాణ ముస్లింల కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం విశిష్టమైన పథకాలను అమలు చేస్తున్నద ని చెప్పారు. నియోజకవర్గంలోని ఈద్గాలు, కబ్రస్థాన్, ఉర్దూగర్ అభివృద్ధితో పాటు మైనార్టీ భవన నిర్మాణానికి రూ. 10 కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు. తాండూరులో రోహిత్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్‌ఎస్

### ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి గెలుపుకోసం విస్తృతంగా ప్రచారం


తాండూరు, అక్టోబర్ 30 : తాండూరు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో తాండూరు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నా రు. సోమవారం నియోజకవర్గంలోని తాండూరు పట్ట ణం, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల పరిధిలోని గ్రామాల్లో గులాబీ సైన్యం విస్తృతంగా ప్రచారం చేసింది. మహిళా నేతలు గడపగడపకూ తిరుగుతూ బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి రోహిత్‌రెడ్డిని గెలిపించాలని బొట్టు పెట్టి ఓటు అడుగుతున్నారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తున్నారు.



తాండూరు: యాలాలలో ప్రచారం చేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్‌నాయక్

### కారు గుర్తుకు ఓటేయండి

పెద్దేముల్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ కోరారు. సోమవారం మండల కేంద్రం లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా రూ.కోట్ల నిధులతో అభివృద్ధి చేసిన రోహిత్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు నరేశ్‌రెడ్డి, మహ్మద్ శుబ్లీ, సత్తార్ ఖాన్, వెంకట్‌రామ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నర్సింహులు గౌడ్, రమేశ్‌గౌడ్, ప్రసాద్, శశికుమార్, వెంకట్, వెంకటయ్య, నర్సింహులు, శేఖర్, అశోక్ గౌడ్, రఘు, వెంకటయ్య, వెంకట్, రవి కిరణ్, నర్సింహ, మల్లేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దేముల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

వికారాబాద్, అక్టోబర్ 30 : శాసనసభ నియోజకవర్గ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎన్నికల సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితేశ్‌వ్యాస్ అన్నారు. సోమవారం న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసి ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేయలన్స్, వీడియో పరిశీలన, అకౌంటింగ్, ఖర్చుల పరిశీలన బృందాలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. చెక్ పోస్టులు ముమ్మరంగా తనిఖీ చేయాలన్నారు. మద్యం దుకాణాలు, ప్రింటింగ్ ప్రెస్‌లలో జరుగుతున్న అమ్మకాలను అనునిత్యం పరిశీలించాలని తెలిపారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించకుండా చూడాలన్నారు. నామినేషన్ల రోజు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. సమావేశంలో వికారాబాద్, పరిగి, తాండూరు, కొడంగల్ రిటర్నింగ్ అధికారులు రాహుల్‌శర్మ, విజయకుమారి, శ్రీనివాస్‌రావు, లింగ్యానాయక్‌లతో పాటు నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.